క్లుప్తంగా

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



శిక్షణను ఇస్తున్న దృశ్యం

ఖమ్మంవన్‌టౌన్: అంగన్‌వాడీలలో ప్రీస్కూల్ కరిక్యూలమ్ బోధనకు గాను జిల్లాలో ఉన్న ఏడు ప్రాజెక్టుల నుండి పది మంది అంగన్ వాడీ టీచర్లకు హైద్రాబాద్‌లో శిక్షణను ఇవ్వగా, ఒక్కొ సూపర్‌వైజర్ 35 మంది అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ మేరకు సోమవారం ఖమ్మం అర్బన్ ప్రాజెక్టు 48వ డివిజన్, సారథినగర్ ఏరియా, ఎంబీ గార్డెన్స్‌లో, జూబ్లీపురా, బుర్హాన్‌పురం సెక్టార్‌లో 39 మందికి శిక్షణా తరగతులను నిర్వహించినట్లు సీడీపీఓ కవిత తెలిపారు. సూపర్‌వైజర్ సుధాభవానీ, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ లలిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన 'వనజీవి'



మొక్క నాటుతున్న రామయ్య దంపతులు

ఖమ్మంరూరల్: మండలంలోని రెడ్డిపల్లికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ వనజీవి రామయ్య తన జన్మదినం సందర్భంగా ఇంటి ఆవరణలో ఆయన సతీమణి జానకమ్మతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు లేనిదే మానవ మనుగడ లేదని, ప్రతీ ఒక్కరు జన్మదినం సందర్భంగా వృథా ఖర్చులు చేయకుండా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

పోస్టర్లు ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కూసుమంచి: ఈనెల 4న ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగనున్న దొడ్డి కొమురయ్య వర్ధంతి సదస్సును విజయవంతం చేయాలని న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి కోరారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఇఫ్టూ జిల్లా కార్యదర్శి ఇరుగు వెంకన్న, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య, బుర్రా సైదులు, గోపి రవి, మధు,రమేష్, సత్యం, పాల్గొన్నారు.

ఉద్యమానికి సిద్ధం కావాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమానికి సిద్ధం కావాలని మాల మహానాడు జిల్లా గౌరవ సలహాదారులు గుంతేటి వీరభద్రం పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించారు. సుధాకర్, కనకరాజు, లింగాల రవికుమార్, రాజశేఖర్, బాబురావు, వెంకటేశ్వర్లు, దయానంద్, వీరబాబు, ఏలియా, నాగేశ్వరరావు, నరసింహారావు, మల్లయ్య, రాధాకృష్ణ పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల కేంద్రంలో మొక్కలు నాటేందుకు గుంతలుతీసే కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఈజీఎస్ ఈసీ శేషగిరిరావు, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో అందించాలన్నారు. పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు లక్ష్మణ్, ప్రేమ్‌సింగ్, సురేష్, రాకేష్, శ్రీను పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	కల్కి
సాయిరాం	కల్కి
ఆదిత్య	కల్కి, మహారాజ
శ్రీనివాస	కల్కి

- ఖమ్మం గాంధీచౌక్

ఇళ్లు ఇచ్చి.. రోడ్డు మరిచె..

రామన్నపేట 'డబుల్' సముదాయంలో అధ్వానంగా రోడ్లు

- మోకాల్లోతు గుంతల్లో నిలుస్తున్న వర్షపు నీరు
- చెత్త ట్రాక్టర్లను అడ్డుకుని స్థానికుల ఆందోళన



బురదమయంగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయానికి వెళ్లే రోడ్డు

ఖమ్మంమయూరిసెంటర్: పేదల కోసం ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం వారికి కనీస మౌలిక సదుపాయం అయిన రోడ్డును నిర్మించడం మరిచింది. పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చామని చెప్పుకుంటున్న పాలకులు ఆ ప్రాంత వాసులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో వెనుకబడ్డారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట వద్ద డబుల్‌బెడ్‌రూం వాసులకు కనీస రోడ్డు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఖమ్మంరూరల్ మండలం మల్లెమడుగు, రామన్నపేట ప్రాంతాలకు మధ్య డంపింగ్‌యార్డ్‌కు సమీపంలో గత ప్రభుత్వ హయాంలో పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను నిర్మించి, కేటాయించారు. ఇళ్లను ఇచ్చారే కాని తమకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించలేదని స్థానికులు వాపోతున్నారు. నడిచేందుకు కూడా వీలు లేకుండా రోడ్లు ఉన్నాయని, తమ సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన చెందుతున్నారు.

మట్టి రోడ్డే దిక్కు..

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సముదాయానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం సక్రమంగా లేక నగరం నుంచి డబుల్ బెడ్‌రూంకు వెళ్లాలంటే ఒక మార్గం డంపింగ్‌యార్డ్ మీదుగా ఉండే మరో మార్గం రామన్నపేట రైల్వే గేటు నుంచి మల్లెమడుగు ప్రాంతం నుంచి వెళ్లాల్సి ఉంది. రెండు వైపుల మట్టి రోడ్డు ఉండడంతో చిన్న చినుకు పడినా ఈ ప్రాంతంలో రోడ్డు బురదమయంగా మారుతుంది. పేరుకు నగరంలో ఉన్నా.. రోడ్డు మాత్రం మారుమూల గ్రామాల్లో కూడా లేని విధంగా ఇక్కడ ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డును నిర్మించాలని నెలల తరబడి ఆందోళన చేస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. రామన్నపేట గేటు వైపు నుండి వెళ్లాలంటే చుట్టు తిరిగి దూరం పెరుగుతుందని, స్థానికులు డంపింగ్‌యార్డ్ మీదుగానే తమ నివాసాలకు వెళ్తున్నారు.

చెత్త ట్రాక్టర్లు అడ్డగింత..

డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలో రోడ్డును నిర్మించాలని, తమ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు రెండు రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. రోడ్డు లేకపోవడం, మట్టి రోడ్డుపై చెత్త వాహనాలు తిరుగుతుండడంతో గుంతలు పడి అధ్వానంగా తయారయ్యాయని, మోకాల్లోతు గుంతలు ఏర్పడ్డాయని, రోడ్డుపై కాలు పెట్టలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం బురదలో కూర్చుని నిరసన తెలిపిన స్థానికులు, సోమవారం కేఎంసీ చెత్త వాహనాలను డంపింగ్‌యార్డ్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. గంటల తరబడి వాహనాలు నిలిచిపోవడంతో అధికారులు జోక్యం చేసుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



చెత్త వాహనాలను అడ్డుకున్న స్థానికులతో మాట్లాడుతున్న అధికారులు

రోడ్డుపై కాలు పెట్టలేకపోతున్నాం..



చిన్న చినుకు పడినా డబుల్‌బెడ్ రూం ప్రాంతం రోడ్డు బురదమయం అవుతుంది. రోడ్డుపై గుంతలు ఉండడం, నీళ్లు నిలవడంతో కాలు పెట్టలేని పరిస్థితి ఉంది. అధికారులు వెంటనే ఈ రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి.

- ఎం.వాణి, స్థానికురాలు

వాహనాలు నడపలేకపోతున్నాం..



డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలో మట్టి రోడ్డుపై నిత్యం చెత్త వాహనాల రద్దీతో రోడ్డు అంతా మరమ్మతులకు గురైంది. ఈ రోడ్డు అంతా గుంతలు పడి, వర్షానికి బురదమయం కావడంతో వాహనాలను నడపలేకపోతున్నాం.

- ఎస్‌కె.యాకూబ్, స్థానికుడు

రోడ్డు నిర్మించాలి..



డబుల్‌బెడ్‌రూమ్ ప్రాంత వాసులకు రోడ్డును నిర్మించలేదు. రోడ్డు లేకపోవడంతో మట్టి రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణం సాగించలేని పరిస్థితి ఉంది. అధికారులు, పాలకులు వెంటనే ఈ రోడ్డును నిర్మించి, సమస్యను పరిష్కరించాలి.

- బోడా వీరన్న, సీపీఐ నాయకులు

తాగునీటి కనెక్షన్లు ప్రారంభం



కనెక్షన్లను ప్రారంభిస్తున్న మేయర్ నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 44వ డివిజన్‌లో రూ.48 లక్షల ఖర్చుతో ఏర్పాటు చేసిన అంతర్గత తాగునీటి పంపుల పైప్‌లైన్ కనెక్షన్లను సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. స్థానికుల అవసరాలకు 198 నల్లా కనెక్షన్లను మంజూరు చేశామని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలతో ప్రారంభించినట్లు మేయర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పాలెపు విజయ, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని పారిశ్రామిక విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బల్లేపల్లి విద్యుత్ సెక్షన్ ఏఈ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు సబ్‌స్టేషన్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతం, జయనగర్‌కాలనీ, బల్లేపల్లి, బాలపేట, పాండురంగాపురం, అమరావతినగర్, విద్యానగర్, కైకొండాయిగూడెం, గణేష్ టౌన్ షిప్, యూపీహెచ్ కాలనీ, బాలాజీనగర్, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు

రఘునాథపాలెం: మండలంలోని రామన్నపేట విద్యుత్ ఫీడర్‌లైన్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం వ్యవసాయ మోటార్లుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రఘునాథపాలెం విద్యుత్ ఏఈ ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని దీంతో రామన్నపేట, కామంచికల్, ముత్యాలగూడెం, పడమతండా, జాన్‌బాద్‌తండా తదితర ప్రాంతాల్లోని వ్యవసాయ మోటార్లుకు సరఫరా జరిగే లైన్‌లో అంతరాయం ఉంటుందని తెలిపారు.

కార్మికుల భవిష్యత్‌కు ప్రజా ఉద్యమాలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్న

ఖమ్మంఅర్బన్: కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలు వ్యతిరేకించాలని కార్మికుల భవిష్యత్‌కు ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు పేరబోయిన వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని కోయచలక గ్రామంలో సమావేశం నిర్వహించారు. నరసింహారావు, రాజు వెంకట్, నాని, శంకర్ పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి

రఘునాథపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీ అమలు చేసి, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలనీ డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిమ్మపుడి గ్రామ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ గ్రామ మహాసభ, యూత్ సర్వే మండల నాయకుడు జోనెబోయిన నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలను ఇస్తామని హామీ ఇచ్చి ఎలాంటి కార్యాచరణ చేయట్లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దీన్, దొంతు గణేష్, దశరథ వీరబాబు, సుకన్య, షేక్ నాఫీర్, నాగుల్‌మీరా, సోను, అన్వర్, నిలం శ్రీరామ్, కార్తీక్, జాన్‌పాషా, మనోజ్, నిరాజ్, నజీర్, మహేష్, షరీఫ్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వైద్యులను ఘనంగా సన్మానించారు. - సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం సహకారనగర్: నగరంలోని త్రివేణి పాఠశాలలో వైద్యుల వేషధారణలో చిన్నారులు



ఖమ్మం మామిళ్లగూడెం: అభ్యుదయ పద్మశాలీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ వైద్యాధికారి గిరిసింహారావుకు సన్మానం..



ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో బీసీ రాయ్‌కు నివాళి..



నేలకొండపల్లి: ప్రభుత్వాస్పత్రిలో..

సమన్వయంతో పనిచేస్తే సమస్యలుండవు

- సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం: అధికారులు సమన్వయంతో పనిచేస్తే సమస్యలు ఉండవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కలు నాటేటప్పుడే రోడ్డు వెడల్పు చూసుకొని మొక్కలు నాటాలి కానీ లెక్కలు కోసం నాటడం.. తర్వాత నరకడం సరికాదన్నారు. అభివృద్ధి, క్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. పోడు భూముల సమస్యలు రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురి కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని చెరువుల చుట్టూ ట్రెంచ్ కొట్టించాలన్నారు. విద్యుత్ సరఫరా నాణ్యతతో చేయాలన్నారు. మండలంలో నీటి వనరులు లేవని అందుకు అన్ని రకాల పంటలకు పత్తితో సహా రైతులు అడిగితే ప్రతీ ఒక్కరికి డ్రిప్ యూనిట్లు మంజూరు చేయాలన్నారు. అన్ని అంగన్‌వాడీలకు మిషన్ భగీరథ నీరు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లోని ఓహెచ్ఎస్ఆర్ లకు మిషన్ భగీరథ నీటి సరఫరా అందేలా చూడాలని, క్లోరినేషన్ ప్రక్రియ క్రమం తప్పకుండా చేయాలన్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్సీ నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. శాఖలు చేపట్టుతున్న పనులు, పనుల పురోగతి, ఎంతకాలంలో పనులు పూర్తయ్యేది సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. అనంతరం రేగులచెలకలో మాజీ సర్పంచ్ యండపల్లి సత్యం ఇంట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఎంపీపీ భూక్యా గౌరీ, జెడ్పీటీసీ మాలోతు ప్రియాంక, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ హేమలత, పీఆర్ ఈఈ వెంకటరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, ఎఫ్ఆర్ఓ రాధిక, సీడీపీఓ కవిత, తహసీల్దార్ విల్సన్ బెన్సీ, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి బాలకృష్ణ, ఐటీడీఏ డీఈ రాజు, వైస్ ఎంపీపీ గుత్తా రవి, కార్పొరేటర్ మలీద్ జగన్, గుత్తా వెంకటేశ్వరరావు, సత్యం, చెరుకూరి పూర్ణ, నర్సయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మండల మ్యాప్ పరిశీలన

మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వస్తున్న క్రమంలో మంత్రి తుమ్మల సమావేశం హాల్ ఎదురుగా మండల మ్యాప్ పరిశీలించారు. మండలంలో ఎక్కడెక్కడ లింక్‌రోడ్డు అవసరం ఉంది. ఎంతదూరం ఉంటుంది తదితర వివరాలను పక్కనే ఉన్న ప్రజా ప్రతినిధులను,అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముందుకు సాగని సంత కౌలు వేలం

- మూడోసారీ మద్దతు ధర కంటే తక్కువగా పండితాపురం సంత వేలం



బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

కామేపల్లి: కొమ్మినేపల్లి (పండితాపురం) పంచాయతీ పరిధి శ్రీ కృష్ణప్రసాద్ పశువుల వారంతపు సంత కౌలు వేలం ముందుకు సాగేలా లేదు. ఈ మేరకు వేలం పాట మూడోసారి సోమవారం సంత ఆవరణలో ఎంపీడీఓ రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామానికి చెందిన భూక్యా వీరన్న, బానోత్ శంకర్, బోడా శ్రీను పాటదారులు ఒక్కొక్కరు ధరావత్, సాల్వెన్సీ కింద రూ.35 లక్షలు నగదు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. జెడ్పీ డిప్యూటీ సీఈఓ, ఇన్‌చార్జ్ డీఎల్‌పీఓ నాగలక్ష్మీ వేలం పాటను ఉదయం 11 గంటలకు ప్రారంభించగా 5 గంటల పాటు వేలం పాట సాగింది. చివరికి రూ.1,46,10,000లకు భూక్యా వీరన్న హెచ్చు పాటదారుడిగా నిలిచాడు. ప్రభుత్వ మద్దతు ధర రూ.1,80,08,877 కాగా ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో జరిగిన వేలం పాట నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి తీసుకునే నిర్ణయాన్ని పాటదారులకు తెలియజేస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో వేలాన్ని వాయిదా వేశారు. పాటదారులు చెల్లించిన ధరావత్ సొమ్మును కూడా తిరిగి వారికి అందించారు. మూడోసారి నిర్వహించిన వేలంలో కూడా భూక్యా వీరన్న గతంలో నిర్వహించిన పాటకంటే రూ.16 లక్షల 10 వేలు ఎక్కువగా పాడాడు. మద్దతు ధర తగ్గితే వేలం పాట ముందుకు సాగే అవకాశం ఉందని పాటదారులు తెలిపారు. తిరుపతిరెడ్డి, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యాన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కొండాయిగూడెం పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఎంపీఓ రాజారావు, సత్యనారాయణ, కార్యదర్శి గుగులోత్ నెహ్రూ, పెంద్ర అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాకు పరిమితులు విధించాలి



మాట్లాడుతున్న డిప్యూటీ రిజిస్ట్రార్ నీరజ

నేలకొండపల్లి: రైతుభరోసా రైతులకు ఉపయోగమైనప్పటికీ పది ఎకరాలలోపు పరిమితం చేయాలని పలువురు రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. కొంత మంది రైతులు ఐదు, పది ఎకరాల రైతులకు మాత్రమే ఇవ్వాలని అభిప్రాయం ను వ్యక్తం చేశారు. కౌలు రైతులకు ఇవ్వాలని, రైతులకు సబ్సిడీపై ఎరువులను ఇవ్వాలన్నారు. హన్మకొండ డిప్యూటీ రిజిస్ట్రార్ ఎం.నీరజ మాట్లాడారు.. రైతుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, సొసైటీ డైరెక్టర్ మైశా శంకర్, తీగ రమణయ్య, కనకబండి కనకరాజు, అనిల్, రైతులు ఏటుకూరి రామారావు, కోటేశ్వరరావు, కడియాల నరేష్, నాగేశ్వరరావు ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణికి ఏడు దరఖాస్తులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ సర్కిల్ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినియోగదారుల నుంచి ఏడు ఫిర్యాదులు అందాయి. ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ సెక్షన్లు, డివిజన్లలో మరికొందరు విద్యుత్ బిల్లుల సమస్యలు, గృహజ్యోతి పథకం తదితర సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు చేశారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలో మహిళలపై దాడిచేస్తున్న అలాగే భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భద్రూనాయక్, షేక్.నజీమా, వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి, నాగయ్య, హనుమంతరావు, శ్రీనివాస్‌నాయక్, రాంబాబునాయక్, రవీందర్‌నాయక్, స్పందన, సంధ్యారాణి పాల్గొన్నారు.

పెరిగిన టెలికాం ధరలు తగ్గించాలి

ఖమ్మంరూరల్: టెలికాం కంపెనీలు పెంచిన 25 శాతం టెలికాం ధరలను వెంటనే తగ్గించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోటా రమేష్ తెలిపారు. మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టెలికాం సంస్థలు వినియోగదారులపై భారం వేయడం సరికాదని, ప్రజలకు ఇంటర్నెట్ అలవాటు చేయించి ఇప్పుడు ఒకేసారి ధరలు పెంచడంతో ప్రజలు నష్టపోతారన్నారు. నాయకులు షేక్. బషీరుద్దీన్, నంద్ర. ప్రసాద్, వెంకటేశ్వర్లు, చంటి, అనీష్, నర్సింహారావు, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

అతిసారపై వారోత్సవాలు ప్రారంభం

రఘునాథపాలెం: అతిసారపై అప్రమతంగా ఉండాలని, వర్షాకాలంలో ఇంటి పరిసరాలు, ఇంట్లో, తాగునీటి పరిశుభ్రంగా ఉండాలంటూ వారోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మండలంలోని రేగులచెలక అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఈ కార్యక్రమం ప్రారంభించారు.

ముందస్తు చర్యలు చేపట్టాలి

నేలకొండపల్లి: వర్షాకాలం ప్రారంభమైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతిపత్రాన్ని సోమవారం ఎంపీడీఓకు అందించారు. మైనార్టీ మోర్చా మండలాధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, నాయకులు రామకృష్ణ, పిట్టల సూరిబాబు, కె.రమణ, గండారపు వెంకటేశ్వర్లు, దూదిపాళ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండంత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957